

## 14

## సింగపూర్

**ఆసియా** ఖండానికి చెందిన నగర దేశం సింగపూర్ నిజంగానే పర్యాటకుల స్వర్గధామం. హిందూ మహాసముద్రం, పసిఫిక్ మహాసముద్రాలను కలిపే మలక్కా జలసంధి ప్రాంతంలో భూమధ్య రేఖ సమీపంలో నెలకొన్న సింగపూర్‌లో... మెరీనా బే బీచ్ ఇసుకతిన్నెలు, కళ్లు చెదరగొట్టే ఉద్యానవనాలు, కోలాహలంగా ఉండే ఆర్చర్డ్ రోడ్, మండాయ్ అభయారణ్యంలోని పక్షుల పార్కు, పులావు– సెంటోసా ద్వీపాలు, సింగపూర్ నేషనల్ మ్యూజియం, ప్రపంచంలోనే అత్యంత అరుదైన మాంగ్రూవ్ అడవులకు నిలయమైన సుంగేయి బులోహ్ వెట్‌లాండ్ అభయారణ్యం ప్రధాన సందర్శన స్థలాలు.

## జెనీవా, స్విట్జర్లాండ్



## 15

**ప్రకృతి** అందాల దేశం స్విట్జర్లాండ్‌లో రెండో పెద్ద నగరం జెనీవా. అనేక అంతర్జాతీయ సంస్థలు ఈ నగరం కేంద్రంగా పనిచేస్తున్నాయి. చాక్లెట్లు, గడియారాలకు జెనీవా ప్రసిద్ధి. ఇక్కడ జెట్ డిఈఎయూ ఫౌంటెయిన్, పూల గడియారం ఎల్‌హార్లోగ్ ఫ్లూరీ, సెయింట్ పియర్ కేథడ్రెల్, ప్లేస్ డ్యు బోర్గ్–డి–ఫోర్ తదితర ప్రదేశాలు దర్శనీయాలు. ఇక్కడికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న సీఈఆర్ఎన్ పరిశోధన కేంద్రం ప్రధాన ఆకర్షణ.

## పారిస్, ఫ్రాన్స్



## 16

**ఫ్రాన్స్** రాజధాని నగరం పారిస్ ఫ్యాషన్‌కు, ఈఫిల్ టవర్‌కు పేరుగాంచింది. 2024 ఒలింపిక్స్, పారాలింపిక్ ఆటలపోటీలకు ఈ నగరం ఆతిథ్యం ఇస్తున్నది. ఈఫిల్ టవర్‌తోపాటు నోటర్ డామ్ కేథడ్రెల్, లోవర్ మ్యూజియం, ఢిల్లీలోని ఇండియా గేట్‌ను పోలిన ఆర్క్ ఆఫ్ ట్రయంఫ్, వర్సెయిల్స్ రాజభవనం, డిస్నీలాండ్ చూడదగ్గ స్థలాలు. సీన్ నదిపై నౌకా విహారం అదనపు ఆకర్షణ.



## బ్రూనీ ఐలాండ్, ఆస్ట్రేలియా

## 17

**ఆస్ట్రేలియా** టాస్మేనియా రాష్ట్రంలో పసిఫిక్ మహాసముద్రంలో నెలవైన ద్వీపం బ్రూనీ ఐలాండ్. ఉత్తర, దక్షిణ బ్రూనీ భూభాగాలను కలిపే ఇరుకైన భూసంధి ఇక్కడి ప్రధాన ఆకర్షణ. కుడిఎడమలుగా విస్తరించిన సముద్రం మధ్య రోడ్డు ప్రయాణం ఓ వర్ణించలేని అనుభూతి. ఈ ద్వీపాన్ని మొదటగా 1642లో నెదర్లాండ్స్ నావికుడు ఏబెల్ టాస్మాన్ గుర్తించాడు. గార్డెన్ సీడ్ బ్యాంక్‌లో విత్తనాలు సేకరించవచ్చు. దీనికోసం టాస్మేనియన్ వాకింగ్ కంపెనీ, రాయల్ టాస్మేనియన్ బొటానికల్ గార్డెన్ ఉమ్మడిగా వృక్షశాస్త్ర విజ్ఞానం పెంచుకునేందుకు మూడు రోజుల ట్రెకింగ్ సదుపాయం కల్పించాయి.